క్లుప్తంగా...

కరెంటు ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం పలు ఫీడర్ల పరిధిలో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకట్‌రెడ్డి బుధవారం తెలిపారు. వెంకటేశ్వరనగర్ 11కేవీ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, హెచ్‌బీకాలనీ ఫేజ్–2, ఎల్‌ఐజీ, ఇందిరానగర్, లక్ష్మీనగర్, జేబీ గార్డెన్ బ్యాక్ సైడ్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

చర్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

చర్లపల్లి సబ్‌స్టేషన్–2 పరిధిలో బుధవారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం.పృథ్వీరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయినగర్ ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, సుభాష్‌నగర్, కృష్ణారెడ్డి నగర్, సాయినగర్, నాగార్జుననగర్ కాలనీ రోడ్డు నంబర్లు 2, 3, 4, 5, 6, చక్రిపురం కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

మల్కాజిగిరి: వసంతపురి సబ్‌స్టేషన్ 11 కేవీ బీజేఆర్ నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుదీప్‌రెడ్డి తెలిపారు. 11 కేవీ సాయిరాం ఫీడర్ పరిధిలో సాయంత్రం 3 గంటల నుంచి 7 గంటల వరకు మధుసూదన్‌నగర్, యాదవనగర్, సంజయ్‌నగర్, ఓల్డ్ మల్కాజిగిరి, గీతానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

బీజేపీని మరింత బలోపేతం చేయండి



మల్కాజిగిరి: నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సూచించారు. పార్టీ సీనియర్ నాయకుడు వీకే మహేష్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ కళావతి భర్త సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం నాయకుడు అశోక్ ముదిరాజ్ తదితరులు పార్టీలో చేరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తుపాకుల జనార్దన్, ఆనంద్, నాగరాజు, విఠోబా పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన గొల్లూరి



కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య తన పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌తో కలిసి మంత్రి కేటీఆర్‌ను కలిశారు. మంత్రి కేటీఆర్ గొల్లూరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెచ్‌బీకాలనీ, తిరుమలనగర్‌లోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డితో పాటు పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు.

నిశాంత్ ఆపరేషన్ ఖర్చులు భరిస్తా

కుషాయిగూడ: గొంతు నొప్పి వ్యాధితో బాధపడుతున్న చర్లపల్లి డివిజన్ సోనీయాగాంధీనగర్ కాలనీ ఫేస్–2కి చెందిన బాలుడు నిశాంత్ ఆపరేషన్‌కు అవసరమైన ఖర్చులను తానే భరిస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. బుధవారం ఆమె బాలుడి ఇంటికి వెళ్లి అతడి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులతో మాట్లాడారు. వైద్యుల సలహా మేరకు బాలుడికి ఆపరేషన్ చేయాలని తెలపగా అతడి ఆపరేషన్‌కు కావాల్సిన ఏర్పాట్లను తానే స్వయంగా చూసుకుంటానని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. కాలనీ అధ్యక్షుడు దాసరి కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

పైన పటారం.. లోన లొటారం..



కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న గ్రీనరీ పనులు పైన పటారం.. లోన లొటారం అన్నట్లుగా మారాయి. ఈసీఐఎల్ నుంచి చక్రిపురం చౌరస్తా వరకు డివైడర్ల నడుమ చేపట్టిన గ్రీనరీ పనులు ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. మొదట డివైడర్ల మధ్య రాళ్లు నింపారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రాళ్లను తొలగించారు. తాజాగా రాళ్ల మొరంతో కింది భాగం నింపారు.. దానిపై అందరికీ కనిపించేలా ఎర్రమట్టి పోస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇదే సరైన పద్ధతి అంటూ కాంట్రాక్టర్ సమాధానం చెబుతున్నాడు. రాళ్ల మొరంతో డివైడర్ల మధ్య గ్రీనరీ కోసం పెట్టిన చెట్లకు ఎలాంటి ఉపయోగం లేకపోగా వాటి ఎదుగుదలకు అడ్డుగా మారే అవకాశం ఉంది. హార్టికల్చర్ అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడంతోనే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

ఇంతే ఇంతింతే.. అధికారుల తీరంతే..



ఉప్పల్: ఒక వైపు వార్డు కార్యాలయాల పాలన.. మరోవైపు ఎమ్మెల్యే పాదయాత్రలు.. ఇలా అనేక రకాలుగా అధికారులు, పాలకులు ప్రజలకు దగ్గరవుతున్నా.. సమస్యలను మాత్రం పట్టించుకునే వారే కరువయ్యారు. అధికారుల పనితీరుకు ఉప్పల్ విటి కమాన్ రోడ్డు దుస్థితి అద్దం పడుతోంది. ఉప్పల్ విటి కమాన్ రోడ్డుపై నెల రోజులుగా మురుగు పారుతుండటంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదులు గుట్టలు గుట్టలుగా వస్తున్నా పరిష్కరించలేకపోతున్నారు. అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించినా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డిని వివరణ కోరగా ట్రంక్ లైన్ జామ్ కావడంతో పరిస్థితి ఇలా ఉందని, టెండర్లు పిలిచామని త్వరలో మోక్షం లభించనుందని తెలిపారు.

అభివృద్ధి పనులకు రూ.100 కోట్లు ఇవ్వాలి



కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ సమగ్రాభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం పాలకవర్గం మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధాన రహదారులు, చెరువుల సుందరీకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు ఇవ్వాలని వినతిలో కోరారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు మేయర్ వెల్లడించారు. వినతి పత్రం అందజేసిన వారిలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బియ్యం కేంద్రానివి.. సోకు రాష్ట్రానిది..

మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



రేషన్ షాపు వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: కేంద్ర ప్రభుత్వం సేవా సుపరిపాలన గరీబ్ కళ్యాణ్ యోజనలో భాగంగా రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఐదు కిలోల బియ్యాన్ని కేంద్రం ఉచితంగా అందజేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా కేజీ బియ్యాన్ని లబ్ధిదారులకు ఇచ్చి తామే మొత్తం బియ్యం ఇస్తున్నట్లు సోకులు చేస్తోందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కాలేజీలోని రేషన్ షాపును బుధవారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ షాపుల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, రేషన్ షాపుల్లో వంట నూనె, చక్కెర, కారం, ఉప్పు తదితర ఐదు రకాల నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరల్లో అందించేవని, ఇప్పుడు రేషన్ షాపుల్లో కేవలం కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం తప్ప ఏమీ లబ్ధిదారులకు ఇవ్వడం లేదన్నారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవ నరసింహ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణదాసు, పర్యాద రాజు, నాను సతీష్ పాల్గొన్నారు.

ప్రజల కోసమే పాదయాత్ర

ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



కాప్రాలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కాప్రా: సమస్యలు తెలుసుకునేందుకు నేరుగా వాళ్లి అడిగి తెలుసుకోవాలనే తాను పాదయాత్ర చేపట్టినట్లు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తెలిపారు. నమస్తే ఉప్పల్‌లో భాగంగా చేపట్టిన మీకోసం మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాప్రా డివిజన్‌లో ఆయన రెండో రోజు పాదయాత్ర నిర్వహించారు. బుధవారం వంపుగూడ శివాలయం నుంచి ప్రారంభమైన ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి పాదయాత్ర ఎల్లారెడ్డిగూడ, దాబాగార్డెన్, పద్మారావునగర్, దుర్గానగర్, సూర్యానగర్, యాదవబస్తీ, ఓల్డ్ కాప్రా శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఆలయ వరకు కొనసాగింది. ప్రతి కాలనీలోని ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు సీసీ రోడ్లు, తాగునీటి సరఫరాలో లోప్రెషర్ సమస్య, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సమస్యలను వివరించారు. కాలనీలోని సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎం.కె. బద్రోద్దీన్, సూడుగు మహేందర్‌రెడ్డి, గిల్‌బర్ట్, కొండల్‌గౌడ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డికి నిరసన సెగ

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి నిరసన సెగ ఎదురైంది. బుధవారం కాప్రా డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యేను ఎల్లారెడ్డిగూడలో బీజేపీ నేత శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానికులు అడ్డుకుని కాలనీలోని సమస్యలపై నిలదీశారు. ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటిక, పలుచోట్ల రోడ్ల సమస్యలు, కాలనీలోని పోచమ్మ ఆలయం వద్ద డ్రైనేజీ తదితర వాటిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోలేదని స్థానికులు నిలదీశారు. ఇప్పటికైనా పరిష్కరించాలని ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు

అల్వాల్: కానాజీగూడలోని మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, 32 ఔషదీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, మహాలక్ష్మీ హోమం, గణపతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరి సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ ప్రతిరోజూ చిలకలగూడ చౌరస్తా, బంజారాహిల్స్ కేన్సర్ ఆస్పత్రి దగ్గర అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.

ఓపెన్ స్కూల్లో చేరేలా కృషి చేయాలి

ఉప్పల్: చదువు మానేసిన వారిని అంగన్‌వాడీ వర్కర్స్ గుర్తించి వారిని ఓపెన్ స్కూల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్‌లో అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఓపెన్ స్కూల్ గురించి అవగాహన కల్పించారు. వచ్చేనెల 10వ తేదీ వరకు అడ్మిషన్లు పొందవచ్చన్నారు. అపరాధ రుసుముతో వచ్చేనెల 31 వరకు అడ్మిషన్లు పొందవచ్చన్నారు. ఉప్పల్ జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాదాద్రికి బస్సు సౌకర్యం కల్పించాలి

మల్కాజిగిరి: మల్కాజిగిరి నుంచి యాదాద్రి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ కుషాయిగూడ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో 16ఆర్ బస్సు భరత్ నగర్ మీదుగా ఉన్న సర్వీసు రద్దు అయిందని, తిరిగి పునరుద్ధరించాలని కోరామన్నారు. గతంలో మల్కాజిగిరి చౌరస్తా నుంచి అభిరుచి హోటల్, మజీద్ మీదుగా బస్సులు తిప్పడాన్ని నిలిపివేశారని తిరిగి ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

యువకుడి ఆత్మహత్య

మల్లాపూర్: వ్యక్తి గత కారణలతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటయ్య వివరాల ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఫకీర్ కుద్దు కుమారుడు ఆసీస్ కుమార్ కుద్దు(30) మల్లాపూర్ గ్రీన్‌హిల్స్ కాలనీలో స్నేహితుడితో కలిసి అద్దెకు ఉంటున్నాడు. ప్రస్తుతం జాబ్ కోసం ప్రయత్నం చేస్తున్నాడు. మంగళవారం రాత్రి స్నేహితులు నిద్రపోయిన తర్వాత బిల్డింగ్ టెర్రస్ మెట్ల వద్ద రేకుల రాడ్‌కు తువాలతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చోరీకి పాల్పడిన పాత నేరస్తుడి అరెస్ట్

మల్లాపూర్: ఇంట్లో చోరీకి పాల్పడిన పాత నేరస్తుడిని నాచారం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ కుమార స్వామి తెలిపిన వివరాల ప్రకారం నాచారం బాబానగర్‌కు చెందిన సందీప్ సింగ్ ఇంట్లో ఈ నెల 10వ తేదీన దొంగతనం జరిగింది. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పాత నేరస్తుడు చిట్యాల దీపక్(28)ను అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

సంతలో మొబైల్ ఫోన్ల చోరీలు

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్, ఇందిరానగర్‌లో ప్రతి సోమవారం సాయంత్రం నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించే సంతలో కూరగాయాలు కొనడానికి వచ్చే నుంచి దొంగలు మొబైల్ ఫోన్లు చోరీ చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. సోమవారం స్థానికంగా నివాసముండే స్కూల్ కరస్పాండెంట్ గాదె సత్యనారాయణతో పాటు మరో ముగ్గురు సెల్‌ఫోన్లు ఈ సంతలోనే చోరీకి గురయ్యాయి. దీంతో వారు ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మహిళల మెడలోని బంగారు గొలుసులు కూడా దొంగిలించే అవకాశముందని పోలీసులు కూరగాయాల సంతలపై నిఘా పెట్టాలని మహిళలు కోరుతున్నారు.

బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



సమీక్షలో మాట్లాడుతున్న డీసీపీ జానకి

ఉప్పల్: ఈ నెల 16, 17 తేదీల్లో జరుపుకునే బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజిగిరి డీసీపీ దారావత్ జానకి సూచించారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పీస్ సమావేశానికి రామంతాపూర్ ప్రాంతానికి చెందిన వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. పండగలను శాంతియుతంగా నిర్వహించుకునేందుకు పోలీసులతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ నరేష్‌రెడ్డి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవిందర్‌రెడ్డి, కాలనీ సంఘాల ప్రతినిధులు లూకాస్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలో నైపుణ్యం సాధించాలి

అల్వాల్: విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలో నైపుణ్యం సాధించాలని ల్వాల్ కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ అరుల్‌జ్యోతి అన్నారు. అల్వాల్ లయోలా కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్‌ను సుప్రజా టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై అవగాహన, ఇంటర్న్‌షిప్, ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి వాటిపై అవగాహన కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఉచిత కరెంట్ ప్రారంభించింది కాంగ్రెస్సే..



అల్వాల్ లోతుకుంటలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



అల్వాల్ సర్కిల్‌లో పాదయాత్ర చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

పార్టీ అల్వాల్ సర్కిల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి

అల్వాల్: కాంగ్రెస్ హయంలోనే ప్రజలకు ఉచిత కరెంట్ ఇచ్చిందని పార్టీ అల్వాల్ సర్కిల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని లోతుకుంట సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి పబ్బం గడుపుకొనే స్థితిలో బీఆర్ఎస్ ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, పవన్, సూర్యప్రకాష్‌రెడ్డి, సీఎల్ యాదగిరి, శ్రీపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సాయికుమార్, శివశంకర్, ప్రభాకర్, రేవంత్‌రెడ్డి, రాజు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాలనీ నేస్తం.. కాంగ్రెస్ హస్తం కార్యక్రమం నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, పవన్, కృష్ణగౌడ్, సంజీవ్‌కుమార్, శ్రీపాల్ రెడ్డి, రాజు, ప్రభాకర్, సాయికుమార్, బాబురావు, నిరంజన్, శివకుమార్, పద్మ ఆషారాణి ఉన్నారు.

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం

కాప్రా: కాంగ్రెస్ అంటేనే సంక్షేమానికి చిరునామా అని టీపీసీసీ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గం బీ బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్ ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు.

ఉప్పల్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలి



కలెక్టర్ అమయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేస్తూ..

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్‌ను నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ బుధవారం వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఉప్పల్ దేవేందర్‌నగర్ కాలనీలో అంబేడ్కర్ ఆవాస్ యోజన పథకం కింద గృహాలకు లోన్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, వాటిని మాఫీ చేయాల్సిందిగా కోరారు. లక్ష్మీనరసింహ కాలనీని ఇండస్ట్రీయల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌కు మార్చాలని, కేటీఆర్‌నగర్‌ను గతంలో ఉప్పల్ భగాయత్ లే అవుట్‌లో చేరుస్తూ హెచ్‌ఎండీఏ సంస్థ నోటిఫైడ్ చేసిందని, ఇప్పుడు దాన్ని అభివృద్ధి చేయకుండా అలాగే వదిలేసిందని గుర్తుచేశారు. వెంటనే మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని బొంతు రామ్మోహన్ తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, మేకల హన్మంత్‌రెడ్డి, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై బీజేపీ నేతల ధర్నా



పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నేతలు

మేడిపల్లి: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఇష్టానుసారంగా ఇంటి పన్నుల వసూలకు నిరసనగా బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. అనంతరం బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజల వద్ద వసూలు చేస్తున్న ఇంటి పన్నులను ఇతర కార్యక్రమాలకు ఉపయోగిస్తూ వృథా చేస్తున్నారని దుయ్యాబట్టారు. ప్రజల సొమ్ముతో పాలకవర్గం జల్సాలు చేస్తున్నారని, పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు నమిలికొండ అనిల్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు పవన్‌రెడ్డి, జైపాల్, చిత్తరంజన్, నల్ల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ సీఐకు శుభాకాంక్షలు



సీఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆటో కార్మికులు

అల్వాల్: ఇటీవల అల్వాల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఉపేందర్‌రావును బుధవారం బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సీఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆటో కార్మికుల సంఘం అధ్యక్షుడు బాలియాదవ్, అనిల్‌కుమార్, నరసింహారావు, కృష్ణ, మహేందర్, వెంకట్రావు, అఫ్రోజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు తగవు



బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బోడుప్పల్: రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రైతుల పట్ల వ్యవసాయానికి ఉచిత కరెంట్‌పై చేసిన వ్యాఖ్యలు అవగాహన లోపంతో చేసినవన్నారు. కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో పేరుకే ఉచిత విద్యుత్

మల్కాజిగిరి: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఇస్తున్న విద్యుత్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మల్కాజిగిరి చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, పార్టీ నేతలు జగదీష్‌గౌడ్, పిట్టల శ్రీనివాస్, జీఎన్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, రాముయాదవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని..

మల్లాపూర్: రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

చిలుకానగర్‌లో..

చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

సంక్రాంతికి వచ్చే గంగిరెద్దుల్లా..

- ఇన్నేళ్ల తర్వాత ఓట్ల కోసం తిరుగుతున్నారు
- ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిపై విమర్శలు తగవు
- మరోసారి ఆరోపణలు చేస్తే ఊరుకోం
- కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డికి హెచ్చరిక



మాట్లాడుతున్న కాసం మహిపాల్‌రెడ్డి



చర్లపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాప్రా: నిత్యం ప్రజల కోసం కష్టపడుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ ఏఎస్‌రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతిపక్ష నేతలు ఓట్ల కోసం తిరుగుతున్న తీరు చూస్తుంటే సంక్రాంతికి వచ్చే గంగిరెద్దులు ఊళ్లోకి వచ్చినట్టుందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డిపై కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి చేసిన విమర్శలకు బుధవారం ఆయన కౌంటర్ ఇచ్చారు. నాలుగేళ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. మరోసారి రాగిడి లక్ష్మారెడ్డి అనవసర విమర్శలకు దిగితే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఉండేవారెవరో ప్రజలకు తెలుసు

కుషాయిగూడ: నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటుపడేవారు ఎవరో ప్రజలకు తెలుసని బీఆర్ఎస్ సీనియర్ నేత జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసమే ఎమ్మెల్యే పాదయాత్ర అంటూ ఆరోపించిన కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బుధవారం చర్లపల్లిలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. బీఆర్ఎస్ నాయకులు డప్పు గిరిబాబు, ఎంకిర్యాల నర్సింహులు, వేణుగోపాల్‌రెడ్డి, రెడ్డినాయక్, రాధాకృష్ణ, సుభాష్, గోవింద్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.